సెప్టెంబరు 18, 2019 న పరవాడ మండలం దేశపాత్రునిపాలెం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 30 మంది 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు నిర్వహించి బహుమతులు అంద జేసాము.

సెప్టెంబరు 19, 2019 న దేవాడ గ్రామం లోగల అంగన్ వాడీకి ఒక సీలింగ్ ఫ్యాన్ ప్రాథమిక పాఠశాలకు రెండు సీలింగ్ ఫ్యాన్లు బహుకరించాం

సెప్టెంబరు 22, 2019న ఇస్లాంపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు మూడు సీలింగ్ ఫ్యాన్లు బహుకరించాం

డిసెంబరు 14&15, 2019 లో జరిగిన తెలంగాణా రాష్ట్ర మూడవ మహాసభలకు ఆంధ్రప్రదేశ్ విశాఖ నుంచి 8 గురు సభ్యులు హాజరైరి..

జనవరి 19, 2020 ఇస్లాంపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పాడై పోయిన 30 పిల్లలు కూర్చునే బల్లలను 45,000/= రూ।। లతో ఖర్చుతో బాగు చేయించి ఇచ్చాం. విద్యార్థుల తల్లిదండ్రులనుద్దేశించి మానవ వికాస వేదిక చేస్తున్న కార్యక్రమాలను ఆశయాలను వివరించి తమ పిల్లల ఉన్నత చదువులు కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని విజ్ఞప్తి చేసాము.

ఫిబ్రవరి 6, 2020 ; విశాఖ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో విశాఖ జిల్లా చీడికాడ మండలం గిరిజన గ్రామాలలో 128 మంది ఆదివాసి ప్రజలకు ఉచిత నేత్ర పరీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేసి 10 మందికి ఉచితంగా కంటి శుక్లాల శస్త్ర చికిత్స చేయించాము, అదేరోజు గిరిజన సంక్షేమ పాఠశాల విద్యార్థులకు మానవ వికాస వేదిక ఆశయాలననుసరించి ముఖ్యంగా మానవీయ విలువలు సంస్కృతి అనే అంశం గురించి వివరించాం, మరియు వారికి పరీక్షలకు ఉపయోగ పడే జామెట్రీ బాక్సులు మరియు పరీక్ష ప్యాడ్స్ బహుకరించాం

ఫిబ్రవరి 5, 20, విశాఖ జిల్లా చింతపల్లి మండలం లోని లంబసింగి, జున్నుల, మాలగాంది గిరిజన గ్రామాలలో నివసిస్తున్న 200 మంది కి విశాఖ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత నేత్ర పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేసి ముగ్గురు మహిళలకు ఉచిత కంటి శుక్ల శస్త్ర చికిత్స చేయించాము మరియు 150 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసాం.